RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే
దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 221 బుధవారం 8 అక్టోబర్ 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## వైభవంగా పౌర్ణమి గరుడసేవ

తిరుమల పబ్లిక్ టుడే : తిరుమలలో మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించారు రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు నరేష్, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆధార్‌లో జిమ్మిక్కులు

### బతికున్నా చంపేశారు!
### రేషన్‌కార్డు రద్దు చేసిన అధికారులు
### ఆరుగురు పిల్లలతో బాధితుడి ఇక్కట్లు
### మాకు తెలియదంటున్న రెవెన్యూ సిబ్బంది



వీరబల్లి (పబ్లిక్ టుడే): మండలంలోని ఎడబల్లి హరిజనవాడ నందు బ్రతుకున్న మనిషిని ఆధార్ కార్డు ద్వారా చంపేసిన వైనం వెలుగు చూసింది. వివరాల్లోకెళితే యడవల్లి గ్రామంలో మాతంగి అంజనమ్మ, మాతంగి చిరంజీవిలు మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి ఉండేవారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేసుకుంటూ రేషన్ బియ్యం తో కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు. ఈ క్రమంలో మాతంగి చిరంజీవి రేషన్ షాపుకు వెళ్లగా మీ రేషన్ కార్డు క్యాన్సిల్ అయింది అని రెవెన్యూ అధికారులు చెప్పారని తెలిపారు. అసలే 6 మంది పిల్లలతో వారి బాధలు వర్ణనాతీతమయ్యాయి. అసలే కరువు కాటకాలు, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకుల్లో రేషన్ బియ్యం తో పొట్ట గడుపుకుంటూ ఉంటే అది కూడా లేకుండా చేసి తమ కడుపు కొట్టారంటూ బాధితులు మీడియా ముందు వాపోయాడు. ఎన్నిసార్లు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అడిగిన బ్రతికున్న తన భార్యను చనిపోయింది అని చెప్పడంతో**(మిగతా 2వ పేజీలో)**

# వాలంటీర్లకు రూ10 వేలన్నారు .. అధికారంలోకి రాగానే వ్యవస్థను నిర్వీర్యం చేశారు

### కూటమి ప్రభుత్వంపై వైసీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయికుమార్ రెడ్డి ధ్వజం

చెన్నూరు (పబ్లిక్ టుడే): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి తీరా అధికారంలోకి రాగానే వాలంటరీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత కూటమిప్రభుత్వానికి దక్కిందని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఎద్దేవ చేశారు. మంగళవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి వాలంటీర్ కి నెలకు 5 వేల రూపాయల గౌరవ వేత్తనం ఇస్తూ, ప్రభుత్వ పథకాలలో వారిని భాగస్వామ్యం చేస్తూ,



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వాలంటీర్లను పనిచేసే విధంగా ఆ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు ప్రతి నెల ఒకటవ తేదీ తెల్లవారకముందే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఇంటింటికి వెళ్లి డోర్ తట్టి మరి లేపి వారికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగేదని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం కూడా అదేవిధంగా వాలంటరీ వ్యవస్థను మరింత ప్రతిష్టపరిచి ప్రభుత్వ పథకాలకు వారధిగా ఉండేలా చూసుకుంటామని ఎన్నికల హామీలలో ఒకటిగా పొందుపరచి ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కడం జరిగిందన్నారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి వారి పెన్షన్ ఇవ్వకుండా, సచివాలయ ఉద్యోగులు ఎక్కడో ఒకచోట నిలబడి అక్కడికి వృద్ధులను, వికలాంగులను పిలిపించుకొని వారికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీంతో వికలాంగులు వృద్ధులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో వాలంటీర్లుగా పనిచేసిన యువతి, యువకులు అప్పుడు ప్రభుత్వం అందజేసిన 5 వేల రూపాయలు తమ కుటుంబ ఖర్చులకు వచ్చేదని, కూటమి ప్రభుత్వాన్ని నమ్మి తమకు పదివేల రూపాయలు వస్తాయని ఆశ పెట్టుకుంటే ఆ ఆశ, నిరాశ గా మిగిలిందని నేడు వాలంటీర్లు మనోవేదన చెందుతున్నారని, ఆయన వివరించారు.

# దళారుల ప్రమేయం లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### -ప్రజాప్రతినిధులు, రైతులు కలెక్టర్‌కు వినతి

చెన్నూరు (పబ్లిక్ టుడే) : జిల్లా వ్యాప్తంగా వరి పంటకు దళారులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే రైతుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెన్నూరు మండలాధ్యక్షుడుచీర్ల సురేష్ యాదవ్, పలువురు రైతులు మంగళవారం రోజు కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.ఈ వినతి పత్రంలో ముఖ్యంగా చెన్నూరు మండలంలో వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేక దళారీ వ్యవస్థతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కింట 100 కేజీల ధాన్యానికి 2369



రూపాయలు గిట్టుబాటు ధరగా ప్రకటించగా దళారులు మాత్రం 80 కేజీల ధాన్యాన్ని కేవలం 1150 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. గతప్రభుత్వంలో ఏడాదిలో ఖరీఫ్,రబీ పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దళారుల వ్యవస్థలో కేవలం వారి కమిషన్ల కోసం మిల్లర్లతో లాలూచీపడి రైతుల కడుపు కొడుతున్నారని పేర్కొన్నారు. ఏడాది పొడవునా పెట్టుబడులు పెట్టి ప్రకృతి సహకారం లేకున్నా ఏదో విధంగా కష్టపడిరైతులు ధాన్యాన్ని పండిస్తే,దళారులు సమయానికి గద్దల లాగా వారి కష్టాన్ని తన్నుకొని పోవడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఈ దళారి వ్యవస్థను దూరంగా పెట్టి రైతుల ను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ ,రైతులు రామకృష్ణారెడ్డి, గంగాధర్ ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో దంచికొట్టిన వర్షం

తిరుమల పబ్లిక్ టుడే తిరుమలలో మంగళవారం దాదాపు మూడు గంటల పాటు భారీ వర్షం కురిసింది. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు జలమయం కావడంతో, దర్శనం తర్వాత తమ గదులకు తిరిగి వెళ్లి లడ్డూ అమ్మకపు కేంద్రాలను సందర్శించడానికి ప్రయత్నించే భక్తులు ఇబ్బందులకు గురయ్యారు.శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకల కోసం ఇటీవల ఏర్పాటు చేసిన షెడ్లను భక్తులు ఉపయోగించుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో గాలిలో చలి తీవ్రమైంది.దర్శనం అనంతరం వసతి గదులకు వెళ్లడంలో కష్టాలు ఎదురవుతున్నాయి. ఘాట్ రోడ్లలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. కొండచరియలు విరిగే ప్రమాదం ఉన్నందున సిబ్బందిని అప్రమత్తంగా మోహరించారు.



## ఆధార్‌లో జిమ్మిక్కులు

**(1వ పేజీ తరువాయి)** బాధితుడు నిర్ఘాంతపోయాడు. ఇదే విషయాన్ని అర్జీ రూపంలో గ్రీవెన్స్ లో ఇవ్వడం జరిగిందన్నాడు. అయినా కూడా వీరబల్లి రెవెన్యూ అధికారులు తమ చేతివటం ప్రదర్శించి వారు చెప్పిందే నిజం అంటూ తాను ప్రమేయం లేకుండా రిపోర్టులు తారుమారు చేసి గ్రీవెన్స్ లో ఇచ్చిన కంప్లైంట్ ను క్లోజ్ చేసామని తెలిపారని తెలిపారు. ఇంత దగా జరుగుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరు తినట్లు ఉండడం శోచనీయం. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో విప్పి చూపించినట్లు గా ప్రశ్నించేవాడు లేకపోతే ప్రభుత్వ అధికారులు గానీ నాయకులు గానీ స్పందించరు అన్నది ఇలాంటివి జరిగినప్పుడు నిజమే అనిపించక తప్పదు. ఇప్పటికైనా పై అధికారులు కళ్ళు తెరిచి చిరంజీవికి న్యాయం చేయాల్సిందిగా ప్రజలు తెలుపుతున్నారు.






## ఎరబోయినపల్లిలో మృతి చెందిన భార్య భర్తలకు అంత్యక్రియలు

### కన్నీరు మునీరు అయిన బంధువులు గ్రామస్తులు నిస్సహాయ స్థితిలో చిన్నారులు గౌతం,వంశీ

రామసముద్రం, అక్టోబర్ 7 పబ్లిక్ టుడే మండలంలోని మండలంలో ఎలకపల్లి పంచాయతీ ఎరబోయినపల్లి గ్రామం నందు విషాదం నిండిపోయింది. సోమవారం భార్య భర్తలు రామాంజులు (33) కళావతి (28) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కర్ణాటక పోలీసులు పంచినామా నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించారు. వారికి ఇద్దరు కుమారులు కే గౌతం,కే వంశీ. చిన్నారులు ఉన్నారు. వారి తల్లిదండ్రులు ఇక లేరని వార్తను జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారు. ఎర్రబోయినపల్లి గ్రామం మొత్తం కన్నీటి పర్యం అయింది. బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు ప్రతి ఒక్కరు కంటి తడి పెట్టారు. ఓ దేవుడా నీకు కరుణ లేదా అంటూ బోరో బండి ఏడ్చారు. ఈ చిన్నారులకు ఇక దిక్కు ఎవరు స్వామి అని బోధించారు. వారి మృతదేహాలకు పలు ప్రజా ప్రతినిధులు, స్నేహితులు ఘన నివాళి అర్పించారు. మంగళవారం స్వగ్రామంలో జన సంద్రోహం



నడుమ వారికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష వారి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. జనసేన కి సంబంధించిన వినోద్ కుమార్, బాలాజీ, చంద్రహాసన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి బిజెపి జనసేన వైసిపి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. రామాంజులు కళావతి చాలా మంచి వ్యక్తులని వారి దంపతులు మరణంలో కూడా వీడని బంధమని తెలిపారు. చిన్నారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇంజము వెంకటరమణ, బంధువులు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

# మైదుకూరు రోడ్లన్నీ జలమయానికి అధికారులే కారణం

## సిపిఎం నేతల విమర్శ

మైదుకూరు పబ్లిక్ టుడే: మైదుకూరు మున్సిపాలిటీలో అధికారుల అతి జాగ్రత్త వల్లే గత రెండు రోజులుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ మొత్తం నీళ్లతో నిండిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ ఆరోపించారు. మైదుకూరు మున్సిపాలిటీలో సోమవారం మధ్యాహ్నం నుండి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర నుండి కూరగాయల మార్కెట్ పొట్టి శ్రీరాములు, బద్వేల్ రోడ్డు భారత్ తియోటర్ పొట్టి శ్రీరాములు సర్కిల్ రంగసింహ హాస్పిటల్ వరకు మోకాలెత్తు వర్షపు నీరు,మురుగు నీటితో రోడ్లన్నీ నిండి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రచెరువు, నీరునిల్వ వున్న ప్రాంతాలను సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు, అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర నీటిలో నిలబడి ఆందోళన నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నీటిపారుదల అధికారులు, మున్సిపల్ అధికారుల అతి జాగ్రత్త, నిర్లక్ష్యం



కారణంగానే గత రెండు రోజులుగ మున్సిపాలిటీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్ నెలలో వర్షాలు వస్తాయని తెలిసి కూడ ఎర్ర చెరువును పూర్తిగా నింపడం సరికాదని ఈ కారణంగానే ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగ ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన నీరు ఎర్ర చెరువులో కలిసి టౌన్ లోని రోడ్లను ముంచేత్తాయని వర్షపు నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడం ఉన్న కాలువలు ఆక్రమణకు గురై కుంచించుకు పోయిన కారణంగానే పెద్ద మొత్తంలో నీరు రోడ్లమీది కొచ్చాయని, రోడ్ల మీదికి వచ్చిన నీటిని వెను వెంటనే కాలువల ద్వారా పంపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని. అంతిమంగా రైతులు వాహనదారులు సాధారణ ప్రజలు చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు ఆవేదన వెళ్ళబుచ్చారు, రోజు రోజుకు అభివృద్ధి చెందాల్సిన మైదుకూరు ఇలా వర్షం వచ్చిన ప్రతిసారి చెరువులను తలపిస్తుందని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సకాలంలో ఆక్రమణదారుల మీద చర్యలు చేపట్టాలని మురుగు కాలువలను పూడికలు తీయాలని రెండు రోజులుగా పట్టణంలో ప్రవహిస్తున్న మురుగునీరు కారణంగా అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అంటూ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురయ్యా నాయకులు జహంగీర్ భాష, హుస్సేన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలి



బద్వేల్ (పబ్లిక్ టుడే) అక్టోబర్ 7: పట్టణంలో కోటవీధి లో మంగళవారం ఆశ మీటింగ్ లో మలేరియా సబ్‌నిటీ ఆఫీసర్ ఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది .ఈ సందర్భంగా అధికారి సౌమ్య మాట్లాడుతూ అన్ని రకాల జబ్బులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు ఉన్నాయన్నారు .ప్రైవేట్ ఆస్పత్రి వేల ఖర్చులు పెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు చేయించుకోవాలన్నారు .మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ లార్వా పూర్తిగా నిర్మూలించాలని అన్నారు .ప్రతిరోజు వైద్య సిబ్బంది ఇంటింట సర్వే నిర్వహించాలి ప్రజలను చైతన్యపరచాలని అన్నారు వారికి కాచి వడగట్టిన నీటిని త్రాగాలని ఇంటి పరిసరాల పడవేసిన టైర్లు కూలర్లు గుర్తించాలన్నారు. దోమ లు కాయిన్స్ జట్లు వాడకుండా దోమల నివారణకి వేపాకు పొగ వేయడం వల్ల దోమల కొట్టకుండా నివారించవచ్చని అన్నారు దోమతెరలను వాడటం శ్రేయస్కరం అన్నారు. నిండు వస్త్రాల ధరించాలి అన్నారు.నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ మురికి నీటిలో ఆ బైట్ తడి ప్రదేశాల్లో బ్లీచింగ్ చెల్లించాలన్నారు. అలాగే బాల బాలికలకు వ్యక్తిగత శుభ్రతను గురించి అవగాహన కల్పించామన్నారు వారికి త్రాగే నీటిని గురించి భోజనాల గురించి పరిశీలిస్తున్నమన్నారు. హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య గ్రామాల సందర్శించి జ్వరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీ బి సూపర్వైజర్ భారతమ్మ లక్ష్మీదేవి ఏఎన్ఎంస్ ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి సిగ్గుచేటు: డీసీసీబీ చైర్మన్ మంచూరు

బద్వేల్( పబ్లిక్ టుడే)అక్టోబర్ 7: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై షూ దాడిని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఖండించారు.



ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సీజేఐపై షూ దాడి సిగ్గుచేటు అని గౌరవనీయులైన చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి సిగ్గుచేటు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయనపై దాడి చేయబోయిన వాళ్లను సత్వరమే శిక్షించాలి అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.



# స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ అందుకున్న పుల్లగూర విష్ణువర్ధన్

మైదుకూరు పబ్లిక్ టుడే : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ 2025 కు ఖాజీపేట మండలం అప్పన పల్లె వాసి పుల్లగూర విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాష్ అండ్ హైజీన్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తున్నందుకు గాను అవార్డును అందజేసినట్లు ఎన్జీవో అధ్యక్షుడు విష్ణువర్ధన్ మంగళవారం తెలిపారు. ఈ ఏడాది జనవరి 17న మైదుకూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను చేస్తున్న సేవలను ప్రశంసించడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు గాను ఉత్తమ స్వచ్ఛ ఎన్ జీవో అవార్డు జిల్లా కలెక్టర్ శ్రీధర్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జేసి అతిధి సింగ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ అందుకున్నట్లు విష్ణువర్ధన్ తెలిపారు.



# త్వరలో 'వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం' ఆవిష్కరణ

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**

మైదుకూరు పబ్లిక్ టుడే: మహోజ్వలమైన రాయలసీమ వెయ్యేళ్ల తెలుగు సాహిత్య వైభవాన్ని చాటి చెప్పడానికి 'వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం - రాయలసీమ భాగస్వామ్యం' అనే పేరుతో త్వరలో ఒక విశిష్టమైన గ్రంథాన్ని ఆవిష్కరించబోతున్నట్లు వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో ఈ పుస్తక ప్రచురణ జరుగుతున్నదని, రాయలసీమకు సంబంధించిన సాహిత్యాన్నంతా సాహిత్య ప్రక్రియల కనుగుణంగా అధ్యయనం చేసిన ప్రసిద్ధ కవులు, పండితులు, అవధానులు, విమర్శకులు, నాటక కర్తలు, కథకులు, నవలాకారులు, పరిశోధకులు మొదలైన




వారితో ఈ గ్రంథానికి పరిశోధనాత్మకమైన వ్యాసాలు వ్రాయించినట్లు చెప్పారు. రాయలసీమ భౌగోళిక స్వరూపంతో మొదలైన ఈ గ్రంథంలో రాయలసీమ ప్రాచీన సాహిత్యం, పౌరాణిక , దేశీ, జానపద సాహిత్యాలు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య, విశ్వకవి వేమన, కాలజ్ఞాని వీరబ్రహ్మం, శతక, అవధాన సాహిత్యాలు, రాయలసీమ భాష, బాల సాహిత్యం, నాటకం, చారిత్రక పద్య కావ్యాలు, సాహిత్య విమర్శ, ఆధునిక పద్య కావ్యాలు, ఆధునిక వచన కవిత్వం, అభ్యుదయ సాహిత్యం, రాయలసీమ పత్రికల ప్రస్థానం, కవయిత్రులు, రాయలసీమ నుండి వచ్చిన నవల, కథా సాహిత్యాలు, సంస్కృతి సంప్రదాయాలు, జానపద కళా వైభవం, ప్రసిద్ధ ఆలయాలు మొదలైన విలువైన వ్యాసాలు చోటుచేసుకున్నాయన్నారు. తొలి ప్రాచీన తెలుగు కవి నన్నెచోడుడు మొదలు నిన్న మొన్నటి పుట్టపర్తి నారాయణచార్యులు వరకు వందలాది మంది కవులు తెలుగు సాహితీ ప్రపంచంలో అద్భుతమైన కావ్యాలు రాసి చిర స్మరణీయమైన స్థానాన్ని అలంకరించారని, ఆధునిక కాలంలో సాహిత్యానికి సంబంధించిన ప్రతి ప్రక్రియలో రాయలసీమ తన అస్తిత్వాన్ని నిలుపుకుందని, ఇంత గొప్ప చరిత్ర కలిగిన రాయలసీమ సాహిత్యాన్ని అక్షర బద్ధం చేయడం మనందరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. ఈ గ్రంథ ప్రచురణలో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘ కార్యవర్గం అందిస్తున్న సహాయ సహకారాలకు అభినందనలతో కృతజ్ఞతలు తెలియజేశారు.



## దాత సహకారంతో రాచపల్లి కాజ్‌వేకి తాత్కాలిక మరమ్మతులు

పబ్లిక్ టుడే సుండుపల్లి: అక్టోబర్ 07: సుండుపల్లి మండలం పెద్దినేని కలవ మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ సరిహద్దుల్లో ఉన్న రాచపల్లి కావేజికి గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాలకు పింఛ ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తడంతో గేట్లు ద్వారా నీరు విడుదల వలన రాచపల్లి చిన్నబిడికి సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కావేజీపైనున్న మట్టి కొట్టుకోపోవడంతో అధికారులు కానీ, సంబంధిత నాయకులు గానీ పట్టించుకో కపోవడంతో శ్రీరామ శ్రీ వెంకటేశ గుడి చైర్మన్ దేరేంగుల సిద్దులయ్య ఆర్థిక సహకారంతో మా చిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ ప్రజల ఆధ్వర్యంలో మంగళవారం తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. ఈ మరమ్మత్తుల కార్యక్రమంలో రెడ్డి నాయక్, జై రామ్ నాయక్, సుంకర వెంకటరమణ, కటారు బాలాజీ, ఎల్లయ్య, రామ్మోహన్, రవి, లక్ష్మ నాయక్, ఆనంద్ నాయక్ నాగార్జున, గోపాల్ నాయక్ (రిటైర్డ్ ఎస్బిఐ ఉద్యోగి), మల్లికార్జున ఎల్ రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలు

పబ్లిక్ టుడే సుండుపల్లె అక్టోబర్ 7: సుండుపల్లి మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలం లో రెండు రోజులు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ మండలస్థాయి టోర్నమెంట్, సెలక్షన్స్ విజయవంతంగా ముగిశాయి. బాడ్మింటన్ అండర్ 17,14 బాలురు, బాలికల విభాగాలలో సుండుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు విన్నర్స్ కాగా, జి కె రాచపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 బాలురు, బాలికల విభాగంలో రన్నర్స్ గా నిలిచారు. కబడ్డీ అండర్ 17,14 బాలుర విభాగంలో సుండుపల్లె విన్నర్స్, జి కె రాచపల్లె విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. కబడ్డీ బాలికల విభాగంలో అండర్ 17 లో జి కె రాచపల్లె విద్యార్థులు విన్నర్స్, సుండుపల్లె విద్యార్థులు రన్నర్స్ గా ఎంపికయ్యారు. కబడ్డీ అండర్ 14 లో విన్నర్స్ గా జి కె రాచపల్లె, రన్నర్స్ గా తిమ్మసముద్రం విద్యార్థులు నిలిచారు. వాలీబాల్ అండర్ 17 లో విన్నర్స్ మడితాడు ఉర్దూ విద్యార్థులు, రన్నర్స్ తిమ్మసముద్రం తెలుగు విద్యార్థులు, అండర్ 14లో విన్నర్స్ సుండుపల్లె బాలురు,రన్నర్స్ గా తిమ్మసముద్రం తెలుగు విద్యార్థులు నిలిచారు. యోగ, చెస్ తో పాటు అథ్లెటిక్స్ లో లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ టోర్నమెంట్, సెలెక్షన్ లలో సుండుపల్లె ఉన్నత పాఠశాల, జి కె రాచపల్లె, మడితాడు ఉర్దూ, తిమ్మసముద్రం, గుంతరాచపల్లె ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాజంపేట డివిజన్ స్థాయికి ఎంపిక చేసినట్లు సుండుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహీరా బేగం, ఎస్ జి ఎఫ్ ఐ మండల కోఆర్డినేటర్, పి డి రాధారాణి లు తెలిపారు. పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయులు రామచంద్ర నాయక్, ఆంజనేయులు, మడితాడు, జి కె రాచపల్లే, గుంతరాచపల్లె ఉపాధ్యాయులు ఆరిపుల్ల, వెంకటేశ్వర రెడ్డి విజయకుమార్ నాయక్, శ్రీరాములు నాయక్, రామాంజనేయులు రెడ్డి, పాల్గొన్నారు.





## పేద కుటుంబాలను ఆదుకుంటాం

బద్వేల్ ( పబ్లిక్ టుడే) అక్టోబర్ 7: బద్వేల్ పట్టణం 33 వ వార్డు లోని పేద కుటుంబాలను ఆదుకునేందుకు తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని బద్వేల్ మున్సిపాలిటీ 33 వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్, బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి కాయల రమణ యాదవ్ లు అన్నారు. 33 వ వార్డు బంకపాలెం కేంద్రానికి చెందిన బాల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిత్తికాయల రమణ యాదవ్ , సునీత యాదవ్ లు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త (ఇంచార్జ్) యువ నాయకుడు రితీష్ రెడ్డిల సహకారంతో మంగళవారం స్థానిక నేతలను పంపి బాధిత కుటుంబానికి రూ.5 వేల రూపాయలు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

రామసముద్రం, అక్టోబర్ 7 పబ్లిక్ టుడే మండలంలో పెద్ద కురపల్లి గ్రామంలో నూతనంగా మారెమ్మ ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మించారు. గత రెండు రోజులుగా మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఆలయ అర్చకులు అనిల్ స్వామి గణపతి పూజ,గోపూజ,వివిధ హోమాలు నిర్వహించి మంగళవారం ఉదయం నాలుగు గంటల సమయంలో అమ్మవారిని కొలువు తీర్చారు. అనంతరం పంచామృతా భిషేకంలో నిర్వహించి కుంకుమార్చన విశేష పూల అలంకరణ మహా మంగళహారతి సమర్పించారు. తరువాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తిరుపతి,వీకోట,జిల్లా నుంచి కొంత మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబ సభ్యులు ముందర ఉంది దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు. మంగళవారం నుంచి దాదాపు 41 రోజులపాటు





ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో ఆలయం వద్ద భజనలు కోలాటాలు హరికథ కాలక్షేపాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆలయం వద్ద భక్తులకు గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ వెంకట రమణ రెడ్డి,ఎరువుల అంగడి హరినాథ్ , పూజారి శ్రీనివాసులు, గౌని వారి బీరప్ప, తిప్పన్నా, శివ, నాగప్ప, గ్రామ పెద్దలు ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన డీసీసీబీ చైర్మన్ మంచూరు

బద్వేల్ (పబ్లిక్ టుడే)అక్టోబర్7: ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బెంగళూరు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దృశ్శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఏర్పాటుచేసిన



తేనేటి విందు కార్యక్రమంలోమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కూడా ఆయనతో భేటీ అయ్యి మంత్రిని దుస్సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితర పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సోషల్ మీడియా వినియోగంపై అవగాహన

మైదుకూరు పబ్లిక్ టుడే : సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు విద్యార్థినులకు సోషల్ మీడియా ఇంటర్నెట్ మొబైల్ ఫోన్ వినియోగాల పై అవగాహన కల్పించడం అయినది. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి పరిచయాలని నిజమైనవి కాదని తెలపడం అయినది. అలాగే ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించడం జరిగింది.

## గూడెం వదిలి ఆశ్రమానికి వచ్చిన లక్షుమ్మ అవ్వ



కాశి నాయన (పబ్లిక్ టుడే) అక్కడి నుంచే నల్లమల అడవి మొదలవుతుంది. ఆ అడవిని నమ్ముకునే ముప్పై పైగా గిరిజన కుటుంబాలు కొండకింద గుడిసెల్లో నివాసం ఉంటున్నారు. ఆ గుడిసెలకు కాస్త దూరంలో ఉంటుంది లక్ష్మమ్మ అవ్వకు చెందిన చిన్న గుడిసె. భర్త, పిల్లలు లేరు. వయసులో ఉన్నప్పుడు అడవికి వెళ్ళి కష్టం చేసేది. తన ఆహారాన్ని తానే సంపాదించుకునేది. తన ఆవాసాన్ని తానే శుభ్రం చేసుకునేది. కాలక్రమంలో వయసు పెరిగింది, శక్తి తగ్గింది. మెతుకు కోసం, బతుకు కోసం అందరిమీదా ఆధారపడవలసిన పరిస్థితి వచ్చింది. ఇంతకాలం గూడెం వాసులు పెడితే తినేది లేకపోతే లేదు. ఈ గూడెం వారంతా ఉదయాన్నే కూలి పనులకు వెళ్లిపోయి ఎప్పుడో సాయంత్రం వస్తారు. వారు వచ్చాక ఈమెకు ఎవరో ఒకరు నాలుగు మెతుకులు పెడితే తినేది. దసరా పండుగ సందర్భంగా గూడెం వాసులకు కొత్త బట్టలు పంపిణీ చేద్దామని వెళ్ళినప్పుడు వారి ద్వారా అవ్వ పరిస్థితి తెలుసుకున్న ఆమె దగ్గరకు వెళ్ళి వస్తావా ఆశ్రమానికి అని అడిగాను. అన్నం ఉంటుందా రోజూ అని ప్రశ్నించింది ... అన్నం, ఆనందం, ఆరోగ్యం అన్నీ ఉంటాయి నువ్వు సిద్ధంగా ఉండు వీలైనంత త్వరగా వస్తానని చెప్పి వచ్చాను. ఈరోజు వరికుంట్ల దగ్గర గా ఉన్న ఆ గూడెం కు తీసుకెళ్లి అవ్వను ఆశ్రమానికి తీసుకుని వచ్చాను. ఆశ్రమంలో అయినవారిని, అనుబంధాలను ఇవ్వలేము కానీ, ఉన్నన్నాళ్లు ఆహారాన్ని, ఆప్యాయతను, ఆనందాన్ని మాత్రం ఖచ్చితంగా ఇవ్వగలం.

**పాపిజెన్ని రామకృష్ణారెడ్డి**
**వివేకానంద సేవాశ్రమం**

### నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం బెస్తపల్లి హరిజనవాడలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి మూడు రోజులు గా విద్యుత్తు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఈ విషయాన్ని దిన్నెపాటి గజేంద్ర రెడ్డి గారికి దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని నూతన ట్రాన్స్ఫార్మర్ తీసుకొని వచ్చి , ఆయన దగ్గర ఉండి రెడీ చేపించడం జరిగింది.దళితుల ఇళ్లల్లో వెలుగును నింపిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి గారికి ఊరి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులకు గజేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ మా నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి దళితులకు ఏ సమస్య వచ్చిన మా సమస్యగా భావించి నేను ఉన్నా అని హామీ ఇచ్చారు.

# తువ్వపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంపై ప్రత్యేక అవగాహన

పీలేరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి సెక్టర్ పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం (17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు) లో భాగంగా తువ్వపల్లి అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు, తల్లిదండ్రులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పౌష్టికాహారం ప్రాముఖ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ జి.భారతి మాట్లాడుతూ %-% "పిల్లల శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం అత్యంత అవసరం. తల్లిదండ్రులు పిల్లల చదువుతో పాటు వారి ఆహారంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి" అని అన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటివి తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టిక విలువ కలిగి ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాలు, గుడ్లు,



చిరుధాన్యాలు, ప్రోటీన్లు, మినరల్స్, జింక్, ఐరన్ వంటి పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అలాంటి ఆహారం తల్లుల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా బిడ్డల ఆరోగ్యకరమైన వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. శుభ్రత పాటించడం కూడా ఆరోగ్యానికి అంతే అవసరమని, పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం మూడూ కలిసి సురక్షిత జీవనానికి దోహదపడతాయని వివరించారు. అదేవిధంగా, చిన్నారులకు చిన్న వయసులోనే సమతుల్య ఆహారం అలవాటు చేస్తే శారీరకంగా దృఢంగా, మానసికంగా చురుకుగా తయారవుతారని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత వంటి సమస్యలు తగ్గుతాయని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఐరన్ పదార్థాలు తీసుకోవడం అత్యవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీ పాల్గొని తల్లిదండ్రులతో ప్రత్యక్ష సంభాషణ జరిపారు. గ్రామస్తులకు ప్రదర్శన రూపంలో స్థానిక ఆహార పదార్థాల ప్రాముఖ్యత చూపించి, వంటలో ఉపయోగించే విధానాలను వివరించారు. గ్రామస్తులు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే ప్రజల్లో అవగాహన పెరిగి కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండగలవని అభిప్రాయపడ్డారు.

### పీలేరు మండల భూమి వివాదం

# అనురాధ ఆరోపణలు అవాస్తవం

## తేల్చిచెప్పిన రెవెన్యూ శాఖ

పీలేరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: పీలేరు మండలం, బోడిమల్లవారిపల్లి సర్వే నంబర్ 657/2లో భూమి కొనుగోలు చేశామని చెన్నారెడ్డి వీధికి చెందిన ఎస్. అనురాధ, భర్త వెంకటరమణారెడ్డి తరఫున కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేశారు. 2020లో 38 అంకణాల స్థలం మోపవరం కృష్ణారెడ్డి, మదనమోహన్ రెడ్డి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపింది. అయితే కొందరు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఫిర్యాదు మేరకు మండల రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించగా, అనురాధ పేర్కొన్న స్థలానికి భూమి వివరాలు సరిపోలలేదని తేలింది. సర్వే నంబర్ 657/2లోని భూమి అసలు ప్రభుత్వానికి చెందిందని, 2018లోనే మల్లిక, హేమలతలకు అధికారికంగా ఇంటి పట్టాలు మంజూరైనట్లు రికార్డులు చూపుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ భూమి కళ్యాణమండపం ఆనుకుని పంట పొలాలుగా ఉపయోగంలో ఉన్న ప్రభుత్వ పట్టా భూమి అని వివరించారు. రెవెన్యూ అధికారులు అనురాధ ఫిర్యాదు పూర్తిగా అవాస్తవమని తేల్చి చెబుతూ, ప్రభుత్వం తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని వ్యాఖ్యానించారు. ఈ వివాదంలో స్థానిక ప్రజలు కూడా స్పందించారు. గతంలోనూ అదే భూమిని అనేక మందికి విక్రయించినట్లు వారు తెలిపారు. అసలు పరిస్థితులు తెలియకుండానే పీలేరు ఎమ్మెల్యే పి.ఏ. సత్యపై అనురాధ ఆరోపణలు చేయడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. ప్రజాప్రతినిధులపై నిరాధార ఆరోపణలు చేయడం సమాజానికి హానికరమని, ఇది భూమి వివాదాన్ని మరింత సంక్లిష్టం చేసే ప్రయత్నంగా భావిస్తున్నట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై క్షేత్రస్థాయి విచారణ కొనసాగుతోందని, వాస్తవాలు వెలుగులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు.



## వివాహ రిసెప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

పబ్లిక్ టుడే రాయచోటి అన్నమయ్య జిల్లా : రామాపురం మండలం, హస్నాపురం గ్రామం, వసంతవండపల్లికు చెందిన వసంత వెంకటసుబ్బారెడ్డి వాళ్ళ కుమారుడు శ్రీనివాసులు రెడ్డి వెడ్స్ మౌనిక రెడ్డి ల వివాహ రిష్పెన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, వసంత పెంచల్ రెడ్డి,అయోధ్యపురం పవన్ కుమార్ రెడ్డి,అయోధ్య పురం ద్వారకానాథ్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి, విరనాగిరెడ్డి, రవీంద్ర రెడ్డి,గణేష్ కుమార్ రెడ్డి,వెంకటపతి రెడ్డి,భూషణ్ రెడ్డి,సన్నిరెడ్డి, నాగార్జున తదితరులు.

# భార్య కాపురానికి రాలేదని యువకుడు ఆత్మహత్య

పీలేరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ఇంద్రమ్మ కాలనీలో మానసిక వేదనతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పులిచెర్ల మండలం మద్యమాండ్లపల్లికి చెందిన ధనంజయ (33) భార్యతో కలిసి ఇంద్రమ్మ కాలనీలో నివసిస్తున్నాడు. దాదాపు ఏడేళ్లపాటు వివాహ బంధంలో ఉన్నప్పటికీ వారికి సంతానం కలగకపోవడంతో దంపతుల మధ్య తరచుగా కలహాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇటీవలి రోజుల్లో ఈ విభేదాలు మరింత పెరగడంతో భార్య కాపురానికి రాకపోవడం ధనంజయను తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. ఆదివారం సాయంత్రం వ్యక్తిగత సమస్యలతో కుంగిపోయిన ఆయన, ఇంట్లోనే ఫ్యాన్ కొక్కిక్కి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ విభేదాలు ఇలాంటి దుర్ఘటనలకు దారితీస్తున్నాయని బాధితుడి బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

# డ్రైవర్లు, వాహనదారుల సంక్షేమం కోసమే పోలీస్ సేవలు

చెన్నూరు (పబ్లిక్ టుడే): హైవే రహదారిలో లారీ డ్రైవర్లు, వాహనదారుల సంక్షేమం కోసం పోలీసులు సేవలు అందించడం జరుగుతుందని ఏఎస్ఐ శంకర్ నాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ, స్థానిక సీఐ ఆదేశాల మేరకు రాత్రి వేళలో హైవే రహదారుల్లో వెళ్లి లారీ డ్రైవర్లకు ,వాహనదారులకు పోలీసులు సేవలు అందించడమే కార్యక్రమంలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున కడప కర్నూల్ హైవే చెన్నూరు పెన్నా వంతెన వద్ద ఏఎస్ఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పలు వాహనాలను ఆపి నిద్రమత్తులో ఉన్నవారికి నీటితోముఖాలు కడుక్కోమని చెప్పి వారిలో సేద తీర్చేందుకై టీ ఇవ్వడంతో పాటు కాసేపు కూర్చోబెట్టి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్ల విశ్రాంతి లేకుండా



వాహనాలు నడపడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని చెప్పారు.అంతేకాకుండా ఏసమయంలోనైనా ట్రాఫిక్ రూల్స్ పాటించి ,నిద్రమత్తు వస్తే వాహనాలను పక్కనపెట్టి కాసేపు విశ్రాంతి తీసుకోవాలని తెలియజేశారు. లారీ డ్రైవర్లు, వాహనదారులు వారి వారి కుటుంబ సంక్షేమం కోరి పోలీసులు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఒకవేళ ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులను కలిసి సహాయం తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీసులు కేవలం గ్రామాలలో ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా వాహనదారుల క్షేమం కోసం పలు సేవలందించడం మా బాధ్యతగా తీసుకుంటున్నామని వివరించారు.జిల్లా, స్థానిక పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకొని వాహనదారులు క్షేమంగా వారి గమ్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్ తో పాటు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై రమేష్ బాబు



రామసముద్రం, అక్టోబర్ 6 పబ్లిక్ టుడే మండలంలో చెంబకూరు గ్రామంలో రామసముద్రం ఎస్సై రమేష్ బాబు తన బృందంతో స్థానిక ప్రజలకు కొన్ని అంశాల పైన అవగాహన కల్పించారు.రహదారి భద్రత మరియు ప్రాణాల విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాల తోలేటప్పుడు హెల్మెట్ ధరించాలని ఫోన్ మాట్లాడుతూ టు వీలర్ నడపడాలని ఇద్దరికి మించి ద్విచక్ర వాహనంలో ప్రయాణించరాదని సూచించారు. అలాగే మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపైన తల్లిదండ్రులు కూడా బాధ్యులు అవుతారని సూచించారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపితే ఉపేక్షించే ప్రసక్తే లేదని తెలిపారు. అలాగే సామాజిక ప్రవర్తన మరియు పౌరుడిగా బాధ్యతలు విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. మంచితనంతో మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలిపారు. అనవసరంగా గొడవలకు దౌర్జన్యాలకు పాల్పడదని సూచించారు. సమాజంలో మంచితనంతో మెలగాలని కోరారు. మరియు మాదకద్రవ్య వినియోగం, చెడు అలవాట్లు మరియు వాటి దుష్పరిణామాలు జోలికి పోతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రామసముద్రం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు రికార్డ్లో లేని వాహనాలకు ఫైన్ విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్జిపై దాడి చేసిన న్యాయవాదిపై దేశద్రోహం కేసు పెట్టాలి

కలికిరి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: కలికిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించిన న్యాయవాది చర్యను నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ %-% "జడ్జిపై దాడి కేవలం వ్యక్తిపైన కాకుండా రాజ్యాంగం, పార్లమెంట్, ప్రజాస్వామ్యం, దేశ గౌరవం మీద దాడి" అని పేర్కొన్నారు. చదువుకున్న న్యాయవాది ఇలాంటి అఘాయిత్యం చేయడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఆ న్యాయవాదిపై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మహిళా నాయకురాలు గోపమ్మ, బీసీ నాయకులు, యువజన విభాగం కార్యవర్గ సభ్యుడు యుగంధర్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు సామ్యూల్, సోషల్ మీడియా నాయకుడు భాను ప్రకాష్, మైనారిటీ నాయకులు బావాజీ, సయ్యద్, షాహిద్ భాష, ఎస్టీ నాయకులు రమేష్, రఘు, క్రిస్టియన్ నాయకుడు డోనాల్డ్, విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

వీరబల్లి (పబ్లిక్ టుడే):, గుర్రప్ప గారి పల్లి.... మండలంలోని గురప్ప గారి పల్లి సచివాలయం, రైతు భరోసా కేంద్రాల అధికారులు సమయపాలన పాటించకుండా విధులకు దుమ్మా కొడుతున్నారు. అవసరాలకు వచ్చిన ప్రజలు కార్యాలయాల వద్దకు వచ్చి వెలుతిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంగళవారం సచివాలయం, రైతు భరోసా కేంద్రం వద్దకు మధ్యాహ్నం అవసర నిమిత్తం రాగా కార్యాలయాల్లో సిబ్బంది ఎవరూ లేకపోవడం, తాళాలు వేసి ఉండడం చూసి తిరిగి ఇంటికి వెళ్లి పోయారు. సచివాలయాల్లో అరకురా సిబ్బంది ఉన్న ఇలా విధుల సక్రమంగా నిర్వర్తించుకోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని సమయపాలన పాటించని, విధులకు దుమ్మా కొట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థి పవన్ కుమార్

వీరబల్లి (పబ్లిక్ టుడే ): వాల్తేరు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగిన క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మట్లి పెద్దూరు విద్యార్థి పెద్దివీటి పవన్ కుమార్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లూరు జయన్న మరియు ఫిజికల్ డైరెక్టర్ జగదీశ్వరయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పెద్దివీటి పవన్ కుమార్ ను అలాగే పిడి జగదీశ్వరయ్య ను అభినందిస్తున్నట్లు వారు తెలియజేశారు .పాఠశాల పిడి జగదీశ్వర్య ప్రతిరోజు పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులతోసెలవు దినాలలో కూడా పాఠశాల కు వచ్చి బాగా ప్రాక్టీస్ చేయించారని ఆ కారణంగా నే మా విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు ఇలాంటి అంకిత భావం గల ఉపాధ్యాయులు పాఠశాల కు అవసరమని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా పవన్ కుమార్ ను మరియు పిడి జగదీశ్వరయ్యను అభినందించారు.



# రోజుకు 13 గంటల పని పెంచిన బిల్లు ఉపసంహరించుకోవాలి

పబ్లిక్ టుడే రాయచోటి అన్నమయ్య జిల్లా : రాయచోటి కలెక్టరేట్: రాష్ట్ర కూటమి ప్రభుత్వం పనిగంటల పెంచుతూ చేసిన బిల్లును ఉపసంహరించుకోవాలని మహిళలచే రాత్రి వేళల్లో పనిచేయించడం మానుకోవాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు,ఎ. రామాంజులు, పందికాళ్ళ మణి పేర్కొన్నారు. మంగళవారం సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీ ల పిలుపు మేరకు కలెక్టర్ ఆఫీస్ ఎదుట కార్మిక కర్షక ఉద్యోగుల తో కలసి కూటమి ప్రభుత్వానికి పనిగంటల పెంపు ను వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ ల్లో మూడు షిఫ్టులు, రెండు షిఫ్టులుగా మారడంతో ప్రతీ ముగ్గురిలో ఒకరి ఉపాధి పోతుందని, నిరుద్యోగులకు ఉపాధి అనేది కలగా మారిపోతుందని విమర్శించారు. పగలే మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం రాత్రి




వేళల్లో మహిళలు పనిచేయించడం మానుకోవలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త సర్వేలో అధిక పనిగంటలవల్ల 30శాతం కార్మికులలో హృద్రోగ మరణాలు పెరుగుతున్నాయని, సుదీర్ఘ పనిగంటల వల్ల కార్మికుల మానశిక సమస్యలు పెరుగుతాయని, సరుకుల క్వాలిటీ పడిపోయి అంతర్జాతీయ పోటీలో నిలబడలేకపోతున్నాయని తెలిపిందన్నారు. కార్మికుల కుటుంబాలు ప్రభుత్వ నిర్ణయంవల్ల చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ 8 గంటల పని విధానం ఉన్నప్పుడే అనేక పరిశ్రమల్లో 13 గంటలు పనిచేయించడం జరిగిందని, అధికారికంగా 13 గంటలు చేస్తే కార్మికులతో యజమాన్యాలు 14, 16 గంటలు పనిచేయించుకుని బానిసలుగా మారుస్తామని, తక్షణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దుచేయకపోతే పోరాటాలకు కార్మికులు, ఉద్యోగులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ట్రంప్ సుంకాలను తిప్పికోట్టడముతో ధరలుఅదుపులో ఉంటాయని తెలిపారు. త్వరలో 12 పి ఆర్ సి ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. లేబర్ కోడ్స్ రద్దు కొరకు దీర్ఘ కాలిక ఐక్య పోరాటాలు చేయడానికి నాలుగు సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి భాగ్యలక్ష్మి ఉపాధ్యక్షులు వెంకట్రామయ్య సురేంద్ర బాబు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బీవీ రమణ పీవీ రమణ చెన్నయ్య రాంబాబు హరి సిద్దమ్మ లతో పాటు మున్సిపల్ గ్రామ పంచాయతీ కార్మికులు అంగన్వాడీ స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్వేతా భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఆశా డే




పబ్లిక్ టుడే రాయచోటి అన్నమయ్య జిల్లా : ఈ కార్యక్రమాన్ని గురించి సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే చేయాలని తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డును గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని క్లియర్ చేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు యం. ల్. హెచ్ పి. లు లార్వా సర్వేలను ప్రతి కుటుంబాన్ని సందర్శించినప్పుడు సిమెంట్ తొట్టెలు. ప్లాస్టిక్ డ్రమ్ములు. పాత టైర్లు ట్యూబులను.పాత రోళ్లు వాడి పారేసిన టెంకాయ బొచ్చలు పాత కూలర్లు ఫ్రిడ్జు తొలగించి శుభ్రం చేయించాలని తెలిపారు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలు పర్యటించేటప్పుడు వర్షాకాలం వచ్చే వ్యాధులు డెంగ్యూ చికెన్ గునియా మలేరియా ఫైలేరియా స్క్రబ్ టైపు ఫీవర్ విస్తృతంగా ప్రచారం చేయాలని అబైట్ మందును పిచికారి చేయించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి యం పి హెచ్ ఈ ఓ.వి. అహమ్మద్ ఆరోగ్య కార్యకర్తలు యం ల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా విస్తృత మాస్ మీడియా అధికారిగా దేవిరెడ్డి భారతి

కడప "క్రైమ్" అక్టోబర్ 7 (పబ్లిక్ టుడే).. జిల్లా విస్తృత మాస్ మీడియా అధికారిగా దేవిరెడ్డి భారతి ని పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పిఓడిటిటీ విభాగంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ అధికారిగా పనిచేస్తున్న దేవి రెడ్డి భారతి. కి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆమె తెలిపారు. దేవి రెడ్డి భారతి సోమవారము జాయినింగ్ రిపోర్టును జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు కి సమర్పించి నూతన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి భారతి మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆమె తెలిపారు.



## నదిని తలపిస్తున్న మైదుకూరు మార్కెట్ రహదారులు

మైదుకూరు పబ్లిక్ టుడే : నది(ఏరు)ను తలపిస్తున్న మైదుకూరు మార్కెట్ రహదారులుఅస్సలు పట్టించుకోని మున్సిపల్ అధికారులుచిన్నపాటి వర్షానికి అతలాకుతలమవుతున్న మైదుకూరు మార్కెట్ కూడలి. నీటిలో మునిగి ఆగిపోతున్న స్కూటర్లు అవస్థలు పడుతున్న వాహనదారులు. రెండు రోజులు అవుతున్న తగ్గని నీరు ఆడవారు ఆ దారిలో నడవాలంటే వారి పరిస్థితి అగమ్యాగోచరం చిన్నపాటి వర్షానికి ఇలా ఉంటే. పెద్ద వర్షం వస్తే మైదుకూరు మునిగే పరిస్థితి ఉందామునకకు అసలు కారణం కాలువ కు అడ్డంగా కట్టిన కట్టడాలు.కాల్వ పై వెలసిన దుకాణాలు అంటూ స్థానికుల ఆవేదనమైదుకూరును



సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న ఎమ్మెల్యే గారి ఆశయంతో విద్యుత్ దీపాలు విగ్రహాలు పెట్టరు ఈ సమస్య ను పరిస్కారం చేయాలంటూ డిమాండ్ ఎర్ర చెరువులో నీటిని ఆపినా కూడా ఇంత నీరు ఎలా వస్తుందంటూ ప్రజల్లో చర్చ ఈ మధ్యకాలంలోనే ఎర్ర చెరువు నుండి తెగిపోయిన గండి కి వచ్చే కాల్వకు పూడికతీత పనులు కూడా చెప్పటం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ జోక్యం చేసుకొని మున్సిపాలిటీ అధికారుల ద్వారా సత్వరం పరిష్కార మార్గం కనుగొని నీరు సవ్యంగా పారేలా చర్యలు చేపట్టాలని మైదుకూరు ప్రజలు, వాహనదారులు కోరారు.

# మార్కెట్ యార్డులో పశువుల సంత ప్రారంభం



పబ్లిక్ టుడే రాయచోటి అన్నమయ్య జిల్లా : ఈరోజు అనగా మంగళవారం పశువుల జీవాల సంత మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంగారెడ్డి అక్కడికి హాజరు కావడం జరిగింది అక్కడ ఉండబడినటువంటి సమాచారాన్ని మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ కలిసి వివరమాడంగా కొంతకాలం ఎటువంటి గేట్లు గేట్లు లేకుండా ఫ్రీగా రైతులే వచ్చి వారు తోలకచినటువంటి మేకలు పశువులు అన్నీ కూడా ఎటువంటి షరతులు లేకుండా అమ్ముకొని పోవచ్చునని వారన్నారు ఆ తర్వాత అక్కడ ఉండబడినటువంటి వ్యాపారస్తుల రైతులను అడిగి తెలుసుకున్నారు జిల్లాలో ఉండబడినటువంటి సంతలు ఎటువంటి సౌకర్యాలు లేకుండా వాళ్ళు ఇష్టానుసారంగా గేట్లు రాబోతున్నారు అందుకుగాను ఈరోజు మేము ఇక్కడికి రావడం జరిగింది ఒక జీవానికి వచ్చి 30 రూపాయలు పశువుకు వచ్చి 54 తీసుకుంటూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు చెప్పడం జరిగింది ఈ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉండబడినటువంటి సంతలన్నీ కూడా ఒక విటరిని డాక్టర్ గాని నీళ్లు సౌకర్యం గాని ఏమీ లేకుండా వాళ్ళ ఇష్టానుసారంగా వాళ్ళు గేట్లు రాబడుతున్నారని అయితే రైతు పొలాలు పెట్టి గిట్టుబాటు ధర లేక పెట్టిన పంట చేతికి రాక దివాలను పూజించుకుంటూ సంతలకు పోయే అమ్ముకొని బతకాల్సిన పరిస్థితి రైతుకు ఎదురైందని జిల్లాలో జరుగుతున్న సంతలోకు దానికి సంబంధించి వాళ్ళ ఇష్టానుసారంగా గేట్ చేసిన యజమానులు ప్రవర్తిస్తున్నారని ఇక్కడ జరుగుతున్నటువంటి చెంతకు మీరు ఏమీ ఆలోచించకుండా మీ జీవాలను మీరే ఏ ఒక్క షరతులు లేకుండా అమ్ముకొని పోవు అని రైతులకు రైతు సోదరీ సోదరులకు తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ వీరిద్దరూ కూడా అక్కడికి హాజరు కావడం జరిగింది.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే : వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బైపాస్ కూడలిలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వాల్మీకి సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంతో పవిత్రమైన రామాయణం రచించిన వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు. రామాయణంలో పొందుపరిచిన మానవ సంబంధాలు కుటుంబ వ్యవస్థలను అలవర్చుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి లింగాపురం ఏజీఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగమణి రెడ్డి, వాల్మీకి కుల సంఘ సభ్యులు వాల్మీకి కుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ అవార్డుల కేటగిరిలో బయనపల్లె ఎంపిక

## కలెక్టర్, మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం

చెన్నూరు (పబ్లిక్ టుడే): జిల్లాలో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పి గ్రామాలను పరిశుభ్ర ఆరోగ్య పంచాయతీలుగా కేటగిరిలో భాగంగా చెన్నూరు మండలం బయనపల్లె గ్రామాన్ని జిల్లా వ్యాప్తంగా ఏకైక ఆదర్శ పరిశుభ్ర గ్రామపంచాయతీగా ఎంపిక చేయడం జరిగింది. దీనికోసం చెన్నూర్ ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, సర్పంచ్ తుంగ చంద్రయాదవ్ కార్యదర్శి రాజేష్ లు కలిసి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ ల చేతులమీదుగా సోమవారం రోజు అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆదర్శ గ్రామపంచాయతీ కేటగిరీలో ఎంపికైనసందర్భంగా బయనపల్లె ప్రజాప్రతినిధులను ,అధికారులను ప్రశంసించారు.గ్రామాలలో అధికారులు ,ప్రజాప్రతినిధుల సమన్వయ సహకారంతో గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దటం హర్షనీయమన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకుని మిగతా గ్రామాలు కూడా ఈ కేటగిరీలో చేరుకునేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి కేటగిరిలో చెన్నూరు గ్రామం,జిల్లా స్థాయిలో కేటగిరీలో బయనపల్లి గ్రామాలు స్వచ్ఛ అవార్డులకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు.



# హరితరాయబారుడు రవికి సత్య సేవక్ అవార్డు

చెన్నూరు (పబ్లిక్ టుడే) చెన్నూరు గ్రామపంచాయతీలో హరిత రాయబారినిగా పనిచేస్తున్న బోడి రవి ప్రతాప్ కు జిల్లా స్థాయి కేటగిరిలో ఉత్తమ 'స్వచ్ఛ సేవక్' అవార్డుకు ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రతను సంతరించుకోవాలంటే అధికారుల ,ప్రజాప్రతినిధుల సేవల కంటేహరిత రాయబారుల, పారిశుద్ధ్య కార్మికుల కృషిమరువ రానిదని కొనియాడారు. గ్రామాలలో ప్రతిరోజు వీరి సేవ లేనిదే రాష్ట్ర ,జిల్లా స్థాయిలో సీఎం ,కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం సాధ్యం కాదని వివరించారు. ప్రతిరోజు వీరు బాధ్యతాయుతంగా పారిశుధ్యం పై చర్యలు తీసుకోవడమే వీటన్నిటికీ కారణమని ప్రశంసించారు. అదేవిధంగా మిగతా గ్రామాల్లో కూడా సీఎం, ఎమ్మెల్యేలు వచ్చే సమయంలో గ్రామాన్ని ఎలా శుభ్రంగా తయారు చేస్తారో, ప్రతిరోజు అదే పద్ధతిని బాధ్యతగా చేపడితే ఆ గ్రామాలు కూడా ఆదర్శ గ్రామాలుగా తయారవుతాయని కలెక్టర్ చెప్పిన విషయాలన్నీ అన్ని గ్రామపంచాయతీలు పాటించాలని ఎంపీడీవో ఆకాంక్షించారు.



# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

కె.వి.పల్లి, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: కె.వి.పల్లి మండలంలోని 14 ఉన్నత పాఠశాలల్లో "సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్" కార్యక్రమం భాగంగా విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కల్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీఎస్టీ ప్రాముఖ్యతను వివరించారు. ఆ తర్వాత విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల ఎంఈఓ-1 రెడ్డి భాషా, ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం రెడ్డి పర్యవేక్షించారు. వ్యాసరచన విభాగంలో కుషాల్, సాంబశివ, లోకేష్ వరుసగా మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించగా, పెయింటింగ్ విభాగంలో యోగేష్, ప్రశాంతి, సంజన ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విజేతలను ప్రత్యేకంగా అభినందించిన ఎంఈఓలు, విద్యార్థులను మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శీను నాయక్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ చెన్నూరు బాలాజీ, ఉపాధ్యాయులు షేర్ భాను, బాల, మునిరత్నం, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సీజే గవాయిపై దాడికి ఖండన

పీలేరు, అక్టోబర్ 7, పబ్లిక్ టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టు పరిసరాల్లో ఒక న్యాయవాది దాడి చేయడానికి చేసిన ప్రయత్నం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ తీవ్రంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ, "ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా కుల వివక్షత వెంటాడుతూనే ఉంటుంది అనటానికి ఈ సంఘటన సాక్ష్యం. ప్రధాన ప్రత్యక్షంగా చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం అనాగరిక చర్య. చదువుకున్న నిరక్షరాసుడిగా ఒక న్యాయవాది ఇలాంటి అఘాయిత్యం చేయడం దుర్మార్గం" అని అన్నారు. ఈ దాడి వ్యక్తిగతంగా గవాయిపై కాకుండా భారత రాజ్యాంగం, పార్లమెంట్, సుప్రీంకోర్టు, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించాలన్నారు. "దాడికి పాల్పడిన న్యాయవాదిపై దేశద్రోహం కేసు నమోదు చేసి, బహిరంగంగా ఉరిశిక్ష విధించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తప్పనిసరి" అని మద్దెల అమృత్ తేజ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుచేసిన ఆయన, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే చర్యలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

